
www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

బుధవారం 26.02.2025



www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

బుధవారం 26.02.2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

దేవరాజసేవ్యమానపావనాంఘ్రిపంకజం
వ్యాలయజ్ఞసూత్రమిందుశేఖరం కృపాకరమ్ |
నారదాదియోగిబృందవందితం దిగంబరం
కాశికాపురాధినాథ కాలభైరవం భజే || 1 ||
భానుకోటిభాస్వరం భవాబ్ధితారకం పరం
నీలకంఠమీప్సితార్థదాయకం త్రిలోచనమ్ |
కాలకాలమంబుజాక్షమక్షశూలమక్షరం
కాశికాపురాధినాథ కాలభైరవం భజే || 2 ||





పాఠకులకు,
ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు
కలంజ్యోతి



# శివరాత్రి శుభాకాంక్షలు

రమేష్ పెండ్యాల
ఎడిటర్, కలంజ్యోతి
9494 009 003



### గణితం-సైన్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో

## సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** శ్రీనివాస్ రామానుజన్ రాష్ట్రస్థాయి గణిత అండ్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జిల్లాస్థాయిలో పథకాలను సాధించినట్లు పాఠశాల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి తెలిపారు. హన్మకొండ కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి పి.శశాంక్ గణితంలో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు, ఐదో తరగతి విద్యార్థి ఈ లక్ష్మి త్రిపుర రాష్ట్రస్థాయి ఆరో ర్యాంక్, 8వ తరగతి విద్యార్థి జీ.సిద్ధార్థ గణితంలో జిల్లా రెండో ర్యాంకు, ఏడో తరగతి విద్యార్థి కె. ఆదిముఖేష్ సైన్స్ లో జిల్లా మూడవ ర్యాంక్, జిల్లాస్థాయి కన్సోలేషన్ విభాగంలో ఏ.సంతోష్, ఎం.ధరణి ప్రియ, ఎం.సింధు, ఎస్.జస్వంత్, పి. వైశాలి, వి.శ్రీజ తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోపాల్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.కరుణాకర్ రెడ్డి, కోఆర్డినేటర్ వల్ల వేణు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మహాజాతరకు సర్వం సిద్ధం





- ముత్తారం త్రికుటేశ్వర ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించిన కాజీపేట ఏసీపీ తిరుమల్
- భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు
- పంచమ వార్షిక జాతరకు పోటెత్తనున్న భక్తులు

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముత్తారం గ్రామంలో కొలువై ఉన్న కాకతీయుల కాలంనాటి త్రికూటేశ్వర ఆలయం మహా శివ రాత్రి జాతరకు సిద్ధమైంది. బుధవారం ఉదయం రుద్రాభిషేకంతో ప్రారంభమై, రాత్రి 9 గంటలకు శివపార్వతుల కల్యాణం, రాత్రి 12 గంటలకు లింగోద్భవం ప్రత్యేక అభిషేకాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. గురువారము ఉదయం శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్ధేశ్వర మహారాజ్ ప్రవచనం అనంతరం మహా అన్న ప్రసాదం కార్యక్రమం ఉంటుందని అన్నారు తెలిపారు.

**ఆలయ ప్రాశస్త్యం..**

12వ శతాబ్దంలో కాకతీయ కాలంలో నిర్మించ బడిన ఈ ఆలయం బ్రహ్మసూత్రము కలిగిన శివలింగంతో విరాజిల్లుతున్నది. ఈ ఆలయంలో సంక్లిష్టమైన శిల్పాలతో అలంకరించబడిన స్తంభాలు ఉన్నాయి. రెండు శివలింగాలు మహా మృత్యుంజయ, సూర్యేశ్వర శివలింగాలు ఉన్నవి. మరోవైపు వాసుదేవ ఆలయం శిథిలావస్థలో ఉన్న విగ్రహం ఉన్నది. ఆలయ బయటి భాగంలో వినాయకుడు, హనుమాన్ విగ్రహాలున్నాయి.

**దాతల సహకారంతో అభివృద్ధి పనులు..**

2021 నుండి దాతలు భక్తుల సహకారంతో అభివృద్ధి పనులను చేపడుతున్నారు. త్వరలో ధ్వజస్తంభం, నంది విగ్రహం, నవ గ్రహాలు, కేశవమూర్తి విగ్రహం, ఆంజనేయస్వామి, వినాయక మంటపం, సరస్వతి దేవి ఆలయ నిర్మాణాలకు భూమి పూజలు జరిగి ఉన్నవి.

**భక్తులు, దాతలు సహకరిస్తే మరిన్ని అభివృద్ధి పనులు**

ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో మూడు గదుల నిర్మాణం ప్రారంభ దశలో ఉన్నది. సరస్వతి ఆలయానికి భూమి పూజ జరిగి నిర్మాణం కొరకు భక్తులు, దాతలు సహకరిస్తే అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్తామని ఆలయ నిర్వహణ తెలిపారు.





## ఘనంగా రేణుక ఎల్లమ్మ కల్యాణం

### పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజురెడ్డి

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గలోని శివంపేట మండల్ పాంబండ గ్రామంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలకు హాజరవుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలను సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంచాలని ఆ స్వామివారిని వేడుకున్నారు. కార్యక్రమంలో శివంపేట మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా, నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల జప్తునకు కోర్టు ఆదేశం

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. కలెక్టరేట్, ఆర్డీవో కార్యాల యం స్వాధీనం చేసుకోవాలని ఆదేశిస్తూ మంగళ వారం నిర్మల్ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ మేర కు నిర్మల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ సంచ లన తీర్పు వెల్లడించారు. భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో కలెక్టర్, ఆర్డీవో జాప్యం చేసిన నేపథ్యంలో నిర్మల్ కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. వివరాలిలా ఉన్నాయి. 1999లో గడ్డెన్న ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధితులకు సేకరించిన భూమికి పరిహారం చెల్లించాల్సి ఉంది. కలెక్టర్ రూ.6.79 కోట్లు, ఆర్డీవో కార్యాలయం రూ.1.45 కోట్ల పరిహారం ఇవ్వాల్సి ఉంది. కానీ నష్టపరిహారం చెల్లించాలని పలుమార్లు కోర్టు ఆదేశించినా కలెక్టర్, ఆర్డీవో జాప్యం చేశారు. ఈ నేపథ్యంలోనే బాధితులు కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఈ కేసును విచారించిన న్యాయ స్థానం తమ ఆదేశాలను పాటించని నేపథ్యంలో కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయం స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాలకు నోటీసులు అంటించారు.








## కాంగ్రెస్ విజయం తథ్యం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** మెదక్‌కరీంనగర్‌నిజామాబాద్‌ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం తథ్యమని ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రేపు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ డంక మోగడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, శివంపేట పీఏసీఎస్సీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పన్నుల వసూలు వేగవంతం చేయండి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**కలంజ్యోతి, నిర్మల్ :** జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల వసూలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీలలో వాణిజ్య, నీటి, వ్యాపార ప్రకటనల పన్నుల వసూలు వంద శాతం పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీల వారీగా పన్ను వసూలు లక్ష్యం, ఇప్పటి వరకు పూర్తి చేసిన పన్ను వసూలు వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మొత్తంలో పన్నులు కట్టకుండా ఉన్న వారి జాబితాను సిద్ధం చేసి, అందులోని మొదటి వంద మందికి రెడ్ నోటీసులను జారీ చేయాలన్నారు. ఇప్పటివరకు రెడ్ నోటీసులు జారీ చేసిన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలు వసూలు చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్ లు, నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కలంజ్యోతి, మల్యాల :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, పట్టభద్రులు ఆయన గెలుపును ముక్తకంఠంతో కోరుకుంటున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. మంగళవారం మల్యాలలో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో నిరుద్యోగుల బలిదానాల వల్ల తెలంగాణ ఏర్పడితే... గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, నాయకులు మ్యాక లక్ష్మణ్, శనిగారపు తిరుపతి, నేరెళ్ల సతీష్ రెడ్డి, బట్టు విజయ్, దూస వెంకన్న, ప్రకాశ్ రెడ్డి, లక్ష్మణ చారీ, నక్క అనిల్, తాళ్ళ హరినాథ్, నల్లపు మల్లేశం, జలం, పాల్గొన్నారు.

## అభయమిచ్చే బోళా శంకరుడు..

# భవాని శంభులింగేశ్వరుడు

- మహా శివరాత్రికి ముస్తాబైన ఆలయం..
- భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు..



**కలంజ్యోతి, రుద్రంగి :** లయకారుడు.. గరళ కంఠేశ్వరుడు.. ప్రళయ రుద్రుడు.. శివుడు..! ఓం నమః శివాయ అనే మంత్రం సృష్టికి మూలాధారం.. లోక కల్యాణానికి ఆధారం.. నాగ భూషణుడి దయలేనిది మనుగడ లేదు.. శరణం అంటే చాలు అభయమిచ్చే బోళా శంకరుడు., శివయ్యను నిండార కొలుచుకునే పండుగే మహాశివరాత్రి.. బుధవారం రుద్రంగి మండలకేంద్రంతో పాటు ఉమ్మడి మానాల శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరుగనున్నాయి.. రుద్రాభిషేకాలు, బిల్వార్చనలతో స్తుతించేందుకు భక్తజనం సన్నద్ధ మయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని అర్చకులు ప్రత్యేక పూజలు చేయనున్నారు.

**ఆలయ చరిత్ర..**

శ్రీ భవానిశంభులింగేశ్వర దేవాలయం రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దుల్లోని మానాల గ్రామంలో అత్యంత ప్రసిద్ధి చెందిన అతిపురతన ఆలయాలలో ఒకటి. ఈ ఆలయం చాలా పురాతనమైనది. సంవత్సరాల క్రితం అని గ్రామస్తులు తెలుపుతున్నారు. శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని పదకొండు ఏళ్ల క్రితం గ్రామస్తులు అందరూ కలిసి నూతన ఆలయాన్ని సుమారు 1కోటి నుంచి కోటి 8లక్షల రూపాయల వరకు నిర్మాణం చేపట్టారు. ప్రతి ఏటా సుమారుగా 20 నుంచి 25 క్వింటాల మాహా అన్నదానం కార్యక్రమం చేపడతారు. చుట్టుపక్కల ఉన్న గిరిజన తండాలతో పాటు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి శివరాత్రి రోజు స్వామి వారిని దర్శించుకుంటారు..



శివరాత్రి వేళా భక్తుల జాగరణ..

మహా శివరాత్రి ఎంతో పర్వదినం అయిన రోజు, ఈ రోజు జాగరణ చేస్తే ఎంతో మంచిదంటారు పండితులు, శివరాత్రి రోజు శివుడు లింగ రూపంలో దర్శనమిస్తారు. అయితే శివరాత్రి నాడు ప్రతి ఒక్కరు జాగరణ ఉండాలని అంటారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆలయమునకు వచ్చిన భక్తులు రోజంతా భక్తిశ్రద్ధలతో పూజించి, శివభక్తులు మహా శివరాత్రి రోజున శివయ్యను స్మరించుకోవడం వల్ల తాము శాంతిని, ప్రశాంతతను పొందుతారని వేదపండితులు తెలిపారు. శివరాత్రి రోజు ఉపవాసం గా ఉండి రాత్రి వేళల్లో శివనామస్మరణతో జపిస్తూ మరుసటి రోజు స్నానమాచరించి పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని ఆలయంలో జరిగే అన్నదానం స్వీకరించి భక్తులు తిరుగు ప్రయాణం అవుతారు..





## ప్రత్యేక ఏర్పాట్లు..

**- ఆలయ వైస్ చైర్మన్ పిసరి రెడ్డి..**

శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని శివరాత్రి జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని వీడీసీ వైస్ చైర్మన్ పిసరి రెడ్డి తెలిపారు. మహాశివరాత్రి రోజు గ్రామ కమిటీ సభ్యులు ఆలయంలో గ్రామ యోగక్షేమాలు కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, అనంతరం భక్తులకు ఆలయ ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. మహా పూర్వక రుద్రాభిషేకం, పంచామృత అభిషేకంతో పాటు భక్తులు ఆవుదూడలతో ప్రదక్షిణలుతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలిపారు. స్వామి వారిని దర్శించుకోవడానికి ఈ సంవత్సరం భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున క్యూ లైన్ లో వెళ్ళేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతరకు వచ్చిపోయే భక్తులకు దాతల సహాయంతో అన్నదానం ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. నీటి టాంకర్ల ద్వారా తాగునీరు వసతి కల్పించినట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామంలోని అన్ని కుల సంఘాలు, ఆలయ కమిటీ సభ్యులు వారి సేవలు అందిస్తారు. అంత్యంత వైభవంగా జరుపబడే శ్రీభవాని శంభులింగేశ్వర వారి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాం.

కలంజ్యోతి

బుధవారం 26.02.2025 General News 5

# రాజన్నకు పట్టువస్త్రాలు

## సమర్పించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





**కలంజ్యోతి, జగిత్యాల :** మహా శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని దుబ్బ రాజా రాజేశ్వర స్వామి కల్యాణనికి కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పట్టు వస్త్రాలు సమర్పించారు. మంగళవారం సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలోని దుబ్బ రాజరాజేశ్వరస్వామి స్వామి వార్లకు కల్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద పండితుల కలెక్టర్ ని ఆశీర్వదించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహా శివరాత్రి పర్వదినంగా స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఆ దేవ దేవుడి ఆశీస్సులు, జిల్లా ప్రజానీకంపైన, తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా శానిటేషన్ నిరంతరం చేపట్టాలని వేసవికాలం దృష్టిలో ఉంచుకొని తాగు నీరు అందించాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, డీపీఓ మధన్ మోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బైంసా ఎక్సైజ్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

# పట్టుబడిన ఎస్సై, కానిస్టేబుల్

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా బైంసా ఎక్సైజ్ కార్యాలయం పై ఏసీబీ మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో దాడి చేసింది. సుభాష్ గౌడ్ అనే వ్యాపారి వద్ద లంచం తీసుకుంటుండగా ఎక్సైజ్ ఎస్సై నిర్మలతో పాటు కానిస్టేబుల్ సుజాత లు రెడ్ హ్యాండ్ గా ఏసీబీకి చిక్కారు. తమ కళ్ళు వ్యాపారం చేస్తున్న విషయమై లంచం డిమాండ్ చేసినట్టు సమాచారం. ఎస్సై నిర్మల లంచం డబ్బులను కానిస్టేబుల్ సుజాత ద్వారా తీసుకుంటుందని ఎసిబి అధికారులు పేర్కొన్నారు. అందులో భాగంగా మంగళవారం సుజాతకు డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఎస్సై నిర్మల తో పాటు కానిస్టేబుల్ సుజాతను సైతం ఏసీబీ అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ డీఎస్పీలు రమణమూర్తి, విజయ్ కుమార్, ఇన్ స్పెక్టర్ కిరణ్ దాడి చేసిన వారిలో ఉన్నారు.






# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**కలంజ్యోతి, జగిత్యాల :** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమల లో ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతలు సమర్థవంతంగా అమలయ్యేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా లోని ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ స్వయంగా పరిశీలించి భద్రత పరంగా చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే డయిల్ 100కి సమాచారం అందించాలని సూచించారు. ఎస్పీ మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి , ఎస్ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

# 50 ఏళ్ల బీసీల కల నెరవేరింది

## శివంపేట్ పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి



**కలంజ్యోతి నర్సాపూర్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణనతో 50 ఏళ్ల బీసీల కల నెరవేరిందని శివంపేట్ పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణతో కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు కుల గణన చేపట్టినట్లు గుర్తుచేశారు. రాష్ట్రంలోని అన్ని కులాలకు సమన్యాయం జరగాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ కులాల జనాభాను ప్రజల ముందు ఉంచిందన్నారు. 50 సంవత్సరాలలో ఎవరూ చేయని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడితే.. ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానికి బీసీ సంఘాలు కూడా తందానా అంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కులగణన చేసినందుకు పొగడకపోగా బీసీ ప్రజలకు అన్యాయం చేసే పని అని ప్రతిపక్షాలు తమ భుజాలపై వేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు సహకరించాలని వెంకట రామిరెడ్డి హితవు పలికారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ ఢంక మోగడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




# ఐఎంఎస్‌లో ఫేర్ వెల్ సందడి

## పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు

**కలంజ్యోతి, నల్గొండ :** పాఠశాలలో విద్యార్థులు నేర్చుకున్న విద్యాబుద్ధులు, అలవర్చుకున్న క్రమశిక్షణను బాహ్య ప్రపంచంలోనూ అమలుచేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నల్గొండ జిల్లా కేంద్రంలోని ఐఎంఎస్ సంస్కృతి చైర్మన్ జానకీ రాంరెడ్డి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పాఠశాల విద్య ప్రతి వ్యక్తి జీవితంలో మరిచిపోలేని అనుభూతిని కలిగిస్తోందని చెప్పారు. పదో తరగతి పూర్తితో ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ముఖ్యమైన అధ్యాయం ముగుస్తుందని చెప్పారు. మరోవైపు బయట ఒక సరికొత్త అధ్యాయం మన కోసం ఎదురుచూస్తోందని వ్యాఖ్యానించారు. ఐఎంఎస్ సంస్కృతి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ అలక జానకీ రాంరెడ్డి, చీదేటి లక్ష్మారెడ్డి, సుంకి రమణారెడ్డి, యర్రమాద జానకిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# ఆలయాలలో పటిష్టమైన బందోబస్తు


## జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

### జాతరకి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు..

**కలంజ్యోతి, జగిత్యాల :** మహాశివరాత్రిని పురస్కరించుకొని జిల్లాలోని ఆలయాలలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జాతరకి వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా ఎస్పి అధికారులకి సూచించారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోలీస్ స్టేషన్ పరిదిలోని పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల పుణ్యక్షేత్రం దుబ్బ రాజన్న స్వామి, మల్లాపూర్ మండల కేంద్రంలో గల కనక సోమేశ్వర స్వామి జాతరల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు జాతరకు ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. అనంతరం ఆలయంలో స్వామీ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. జిల్లా ఎస్పీ వెంట రూరల్ సీఐ కృష్ణారెడ్డి, సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి, మల్లాపూర్ ఎస్ఐ రాజు ఉన్నారు.

## యూరియా కోసం రైతుల పాట్లు

కలంజ్యోతి, మల్యాల : మల్యాల మండలంలో రైతులు యూరియా కోసం పాట్లు పడుతున్నారు. మల్యాల సింగిల్ విండో ఆఫీస్ కు మంగళవారం రాత్రి యూరియా లారీ రావడంతో ఒక్కసారిగా రైతులు తరలివచ్చారు. అయితే 15 రోజుల గ్యాప్ రావడంతో రాత్రి అయినప్పటికీ పెద్ద సంఖ్యలో రైతులు యూరియా కోసం బారులు తీరారు. ఇబ్బంది తలెత్తకుండా ఒక్కొక్కరికి రెండు బ్యాగుల చొప్పున పంపిణీ చేస్తామని సీఈఓ తెలిపారు. అలాగే బుధవారం మరో లోడ్ వస్తున్నట్లు పేర్కొన్నారు.





## కుంభమేళా @ 63.36 కోట్లు

**ప్రయాగ్ రాజ్ :** ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో 44 రోజుల్లో 63.36 కోట్లకు పుణ్య స్నానాలు ఆచరించిన భక్తుల సంఖ్య చేరుకుంది. మంగళవారం వేకువుజాము నుంచి ఉదయం నుంచి 10 గంటల వరకే 50 లక్షల మంది పుణ్య స్నానాలు ఆచరించినట్లు అధికారులు స్పష్టం చేశారు. సోమవారం ఒక్కరోజే 1.30 కోట్లకు పైగా ప్రజలు స్నానాలు ఆచరించారు. శివరాత్రి (ఫిబ్రవరి 26) పుణ్య స్నానాలకు ఆఖరి రోజు కావడంతో అర్ధరాత్రి నుంచే భారీగా భక్తులు త్రివేణి సంగమానికి తరలివచ్చారు. దాంతో వైమానిక దళం కూడా రంగంలోకి దిగింది. హెలికాప్టర్ల ద్వారా ట్రాఫిక్ ఉన్న ప్రాంతాల వివరాలను అధికారులకు ఎప్పటికప్పుడూ అందజేస్తుంది. వాహనాల నిషేధం 10 నుంచి 15 కిలోమీటర్ల వరకు పెంచారు. బుధవారం మహారాత్రి సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి నుంచే భారీగా భక్తులు ప్రయాగ్ రాజ్ కు చేరుకునేందుకు సమాయత్తమయ్యారు. దాంతో ప్రయాగ్ రాజ్ కు దారితీసే ఏడు ఎంట్రీ పాయింట్లలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. వీఐపీ, వీవీఐపీ దర్శనాలు, పాసులను రద్దు చేశారు. అన్ని ఆలయాల వద్ద భారీ రద్దీ నెలకొంది. పోలీసులు, ఆర్మీ రంగంలోకి దిగి ట్రాఫిక్ జామ్ ను తప్పిస్తున్నారు. కాగా, సోమవారం పలువురు బాలీవుడ్ ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలాచరించారు.

# జీవితం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలి

Cinema కలంజ్యోతి
బుధవారం 26.02.2025

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా 'పుష్ప' సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాకుండా గతేడాది వచ్చిన 'పుష్ప-2'తో ఆ క్రేజ్ మరింత పెంచుకున్న ఈ బ్యూటీ ప్రజెంట్ వరుస సినిమాలు చేస్తూ సందడి చేస్తుంది. దీంతో పాటు రణబీర్ కపూర్ 'యానిమల్' చిత్రంతో బాలీవుడ్‌లో కూడా ఫుల్ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ అమ్మడు.. రీసెంట్‌గా 'ఛావా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్ స్టార్ హీరో విక్కీ కౌశల్ హీరోగా నటించిన ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన ఈ మూవీ ఫిబ్రవరి 14న గ్రాంగ్‌గా థియేటర్‌లలో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. దీంతో ప్రజెంట్ మూవీ టీమ్ ప్రజెంట్ 'ఛావా' సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే వరుస పోస్టులతో సందడి చేస్తుంది రష్మిక. ఇందులో భాగంగా తాజాగా ట్రెడీషనల్ లుక్‌లో ఉన్న ఫొటోలను షేర్ చేస్తూ.. 'జీవితం ఎల్లప్పుడూ ఈ చిత్రాల వలెనే ఉండాలని నేను కోరుకుంటున్నాను.. కేవలం సంతోషంగా, ప్రకాశవంతంగా, ఉల్లాసభరితంగా అండ్ సరదాగా... మీరు అంగీకరిస్తున్నారా?' అనే క్యాప్షన్ ఇచ్చింది. ప్రజంట్ ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.





